## క్లుప్తంగా

### పోడుసాగుదారులకు పట్టాలివ్వాలి

ఏన్కూరు: పోడుసాగు చేసుకుంటున్న పేదలందరికీ పట్టాలు ఇవ్వాలని కోరుతూ సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా నాయకుడు ఎస్కే లాల్ మియా రెవెన్యూ కార్యాలయంలో గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోడు భూములు సాగు చేసుకుంటున్నా ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాల పేద ప్రజలందరికీ పట్టాలు ఇవ్వాలని వారికి రైతుబంధు కల్పించాలని, విత్తనాలు, ఎరువులు ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా నాయకుడు వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

### సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న పీవీఆర్కే ప్రసాద్

వైరా: ప్రభుత్వం ఉపాధ్యాయులకు రావలసిన బకాయిలు మంజూరు చేయడంలో అలసత్వం ప్రదర్శిస్తుందని, ఉద్యోగ ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలు తక్షణమే పరిష్కరించాలని టీపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పీవీఆర్కే ప్రసాద్ అన్నారు. గురువారం వైరాలో ఆ సంఘం మండల కమిటీ సమావేశం మండల అధ్యక్షుడు టి.మాధవరావు అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో మహిళా బాధ్యురాలు బి.పద్మావతి, అన్వర్, బీవీఆర్కే కోటేశ్వరరావు, ఉపేంద్రయ్య, రాంబాబు, పవన్ తదితరులు పాల్గొన్నారు.

### దాడులను ఖండించండి

సత్తుపల్లిటౌన్: ఆదివాసులపై ఫారెస్ట్ అధికారుల దాడులను ఖండించాలని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి ఎ.వెంకన్న తెలిపారు. సత్తుపల్లిలో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గుడిపాడులోని కృష్ణారావు కొబ్బరితోటను ఫారెస్ట్ అధికారులు ధ్వంసం చేశారని ఆరోపించారు. 9న సత్తుపల్లిలో జరిగే పోడు సదస్సును విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో డివిజన్ నాయకులు శ్రీను, శరత్, రాజా, భాస్కర్‌రావు, నారాయణ, విశ్వనాథం, సత్యం పాల్గొన్నారు. ఈ విషయమై సెక్షన్ ఆఫీసర్ మంగారావును వివరణ కోరగా పట్టాల్చిన భూముల్లో సాగు మాత్రమే చేయాలని, అందులో షెడ్లు నిర్మిస్తుండటంతో తొలగించామని తెలిపారు.

### దూషిస్తేనే కేసులు పెట్టాం

పెనుబల్లి: ఆదివాసీలను రామచంద్రాపురం గ్రామస్తులు దూషించిన వారిపైనే కేసులు పెట్టామని రామచంద్రాపురం ఆదివాసీ తాటి రాజారావు అన్నారు. డీసీసీబీ మాజీ అధ్యక్షుడు మువ్వా విజయ్‌బాబు ప్రభుత్వ అండతో తప్పుడు కేసులు పెట్టారని ఆరోపించడం తగదన్నారు. కార్యక్రమంలో ప్రవీణ్, రాంబాబు, రమణమ్మ, ప్రసాద్, సాంసన్‌రావు పాల్గొన్నారు.

### కారేపల్లి సొసైటీలో అందుబాటులో ఎరువులు

కారేపల్లి: కారేపల్లిలోని విశాల సహకార పరపతి సంఘం (సొసైటీ)లో రైతులకు అందుబాటులో ఎరువులు ఉన్నాయని సొసైటీ చైర్మన్, కార్యదర్శి దుగ్గినేని శ్రీనివాసరావు, బొల్లు హన్మంతరావులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. డీఏపీ, 20–20–0–13, యూరియా, పోటాష్‌తో పాటు, పెసలు విత్తనాలు రైతులకు అందుబాటులో ఉన్నట్లు వారు పేర్కొన్నారు. కావాల్సిన రైతులు ఆధార్‌కార్డు వెంట తెచ్చుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు ఫోన్ నంబర్ 91772 36912 ను సంప్రదించాలని కోరారు.

### అన్నం పరబ్రహ్మ స్వరూపం

మధిర/తల్లాడ: అన్నం పరబ్రహ్మ స్వరూపం అని శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ బాణాల శంకరాచారి అన్నారు. గురువారం మధిర పట్టణంలోని మెయిన్ రోడ్డులో వేంచేసి ఉన్న వినాయకుడి గుడి వద్ద మాదిరాజు శ్యామల జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదానాన్ని ఆయన ప్రారంభించారు. తల్లాడలో అంబేడ్కర్ కమ్యూనిటీ హాల్ సాధన కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఏఈఓ గురుమూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేదల ఆకలి తీర్చేందుకు దాతల సహకారంతో అన్నదానాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్నదానాలకు ఆర్థిక సాయం అందజేసిన దాతలకు ఆయన ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పూజారి రవిశాస్త్రి, శ్రీనివాసరావు, మోదుగు ఆశీర్వాదం, విశ్వేశ్వరరావు, తిమోతి, రాము, బసవయ్య, యేసు, వెంకటేశ్వర్లు, ప్రసాద్ పాల్గొన్నారు.

### గిరిజన బంధు ప్రకటించాలి

ఏన్కూరు: గిరిజన బంధు, గిరిజన భీమా ప్రకటించాలని సేవాలాల్ సేన ఖమ్మం జిల్లా అధ్యక్షుడు బానోత్ శ్రీకాంత్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సేవాలాల్ సేన సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రత్యేక ఎస్టీ కమిషన్ ఏర్పాటు చేయాలని, అర్హులైన గిరిజనులకు గృహలక్ష్మీ పథకం క్రింద రూ.10 లక్షలు ప్రకటించాలన్నారు. సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన నాయకులు రాందాస్ నాయక్, భావ్‌సింగ్ నాయక్, బొడ రాజు నాయక్, బదావత్ శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ‘యంత్రలక్ష్మి’ జాడేది ?

- అటకెక్కిన వ్యవసాయ పనిముట్ల సబ్సిడీ
- నాలుగేళ్లుగా నిధులు కేటాయించని సర్కార్
- ఊపందుకున్న వ్యవసాయ పనులు
- సాగుభారం పెరిగి ఇబ్బందుల్లో రైతులు



వ్యవసాయ పరికరాలు





**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు మేలు చేసేందుకు ఎన్నో పథకాలను అమలు చేస్తున్నాయి. వాటిలో చాలావరకు అమలుకు నోచుకోవడం లేదు. ఆ కోవలోకే వస్తుంది ఈ యంత్రలక్ష్మి పథకం. ఏనిమిదేళ్ల క్రితం ప్రారంభమైన ఈ పథకం 2019 నుంచి జాడ లేకుండా పోయింది.**

వేంసూరు: ఎన్నో ఆశలతో రైతన్నలు వానాకాలం పంటసాగు మొదలు పెట్టారు. వర్షాలు పడుతుండడంతో సంతోషంగా పొలంబాట పట్టారు. కానీ సర్కార్ నుంచి ఎటువంటి ప్రోత్సాహం లభించడం లేదు. ఒకవైపు ప్రత్యామ్నాయ పంటలు వేయాలని చెబుతూనే.. మరోవైపు రాయితీ విత్తనాలు, సబ్సిడీ పనిముట్ల వంటి పథకాలను కానరాకుండా పోయింది.

**అధిక భారంతో రైతుల సాగు..**

వ్యవసాయంలో ఆధునిక యంత్రాల వినియోగం పెరిగింది. చిన్న, సన్నకారు రైతులు లక్షలు విచ్చించి యంత్రాలను కొనుగోలు చేయలేక తమ పొలం పనుల సమయంలో పెద్ద రైతులను ఆశ్రయిస్తున్నారు. దీంతో యంత్రాలభారం అధికమై ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారు. గతంలో వ్యవసాయ పరికరాలను తెలంగాణ ప్రభుత్వం 50 శాతం సబ్సిడీతో అందిస్తామని ప్రకటించింది. ఈ మేరకు ‘యంత్రలక్ష్మి’పథకాన్ని ఏనిమిదేళ్ల క్రిందట ప్రవేశపెట్టింది. కానీ 2019 నుంచి ఈ పథకం అమలు కాకుండా నిలిపివేసింది. బడ్జెట్ లెక్కల్లో మాత్రం ఈ యంత్రాలకు భారీగా నిధులు కేటాయించినట్లు చూపుతున్నారు. దీంతో చిన్నసన్నకారు రైతులు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు.

**అందాల్సిన పరికరాలు ఇవే..**

పంటలకు క్రిమిసంహారక మందులు పిచికారీ చేసేందుకు పంపులు, ట్రాక్టర్‌కు ఉపయోగించే నాగళ్లు, డిస్కులు, రోటోవేటర్లు, పెట్రోలు పంపులతో పాటు పలు రకాల వ్యవసాయ పనిముట్లు సబ్సిడీలో అందించాల్సి ఉంది. రైతుబంధు అమలు చేసినప్పటి నుంచి ఈ యంత్రలక్ష్మి పథకం పత్తా లేకుండా పోయింది. గతంలో ప్రతి ఏటా సుమారు 100కు పైగా సబ్సిడీ పనిముట్లు వినియోగించుకుని సద్వినియోగం చేసుకునే వాళ్లమని పలు వర్గాల రైతులు చెబుతున్నారు.

**ఇక్కట్లు పడుతున్న రైతులు..**

సబ్సిడీ యంత్రాలపై ఇప్పటి వరకు ఎదురు చూసిన రైతులు బహిరంగ మార్కెట్లో తమకు కావాల్సిన పరికరాలను కొనుగోలు చేస్తున్నారు. బహిరంగ మార్కెట్లో ట్రాక్టర్లు, రోటవేటర్లు, నాగళ్లు, పవర్ స్ప్రేలు తదితర వ్యవసాయ పరికరాలకు అధిక ధరలు ఉన్నాయి. వాటిని కొందరు రైతులు సొంతంగానే కొనుగోలు చేస్తుండగా.. మరికొందరు అద్దెకు తెచ్చి తమ సాగు పనులు చేసుకుంటు ఇబ్బందులు పడుతున్నారు.

**ఆంధ్రప్రదేశ్ తరహాలోనే అందించాలి..**

పంటల సాగులో యాంత్రీకరణ పెంచేందుకు అక్కడ రైతులకు ప్రభుత్వం పంటల సాగుకు సాయం అందించడంతో పాటు రాయితీపై అర్హులైన ప్రతి రైతుకు ట్రాక్టర్లు వ్యవసాయ పనిముట్లు అందిస్తున్న రీతిలో తెలంగాణ ప్రభుత్వం సైతం రాయితీపై అందించాలని రైతులు కోరుతున్నారు.

**రైతులపై భారం పడుతోంది..**



ప్రభుత్వం సబ్సిడీ అందించకపోవడంతో ప్రతీ ఏడాది పంటల సాగు సమయంలో వ్యవసాయ పనిముట్ల కొనుగోలు భారంగా మారుతుంది. మా పక్కనే ఉన్న గ్రామాల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాయితీపై వ్యవసాయ పరికరాలు, విత్తనాలు, ముడిజింకు వంటి అనేక సౌకర్యాలు అందిస్తుంది. అదే రీతిలో తెలంగాణ ప్రభుత్వం రాయితీపై వాటిని అందించాలి.

– బండి శ్రీనివాసరెడ్డి, రైతు, కల్లురుగూడెం

**సబ్సిడీపై విత్తనాలు అందించాలి..**



వివిధ రకాల పంటల సాగు చేసే రైతులకు ప్రభుత్వం రాయితీపై విత్తనాలు అందిస్తే ఎంతో ప్రయోజనకరంగా ఉండటంతో పాటు నకిలీ విత్తనాల భారీ నుంచి రైతులను కాపాడవచ్చు. వ్యవసాయ పనిముట్ల రాయితీ ఎత్తివేయడంతో ప్రతి ఏటా రైతులపై అధికా భారం పడుతుంది. ప్రభుత్వం సన్న, చిన్నకారు రైతులను ఆదుకోవాలి.

– జంగ జమలయ్య, రైతు, చౌదవరం

# ఇంటింటి సర్వే చేసిన తహసీల్దార్



మల్లవరంలో సర్వే చేస్తున్న పెనుబల్లి తహసీల్దార్ రమాదేవి

తల్లాడ: మండలంలోని మల్లవరం గ్రామంలో గురువారం 58 జీవో కింద దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఇళ్లను పెనుబల్లి తహసీల్దార్ రమాదేవి సర్వే చేశారు. ఈ సందర్భంగా మల్లవరం బీసీ కాలనీలో ఇంటింటికీ వెళ్లి దరఖాస్తులను పరిశీలించారు. 58 జీఓ ద్వారా అర్హులైన లబ్ధిదారుల వివరాలను వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేశారు. లబ్ధిదారులు ఎన్ని సంవత్సరాల నుంచి నివసిస్తున్నారు, సర్వే నంబర్, వారి వృత్తి, ఎంత స్థలం ఉన్నది, ఎన్ని గదులు ఉన్నాయి, ఇంటి నంబర్, ఐడీ ప్రూఫ్‌లను పరిశీలించారు. 120 గజాల వరకు ప్రభుత్వం ద్వారా పేదలకు పట్టాలివ్వనున్నట్లు ఆమె తెలిపారు. 120 గజాల కంటే ఎక్కువ స్థలం ఉంటే 59 జీఓ కింద మీసేవాలో దరఖాస్తు చేసుకొని దాని రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లిస్తే అట్టి స్థలాన్ని కూడా రిజిస్ట్రేషన్ చేయవచ్చని తెలిపారు. ఈ సర్వేలో వీఆర్ఏ నల్గొండ శ్రీను, దాదా సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

**59 జీవోపై ఆర్డీఓ విచారణ..**

వేంసూరు: 59 జీవో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి కల్లూరు ఆర్డీఓ సూర్యనారాయణ గురువారం విచారణ నిర్వహించారు. మండలంలోని మర్లపాడు, వేంసూరు గ్రామాల్లో పర్యటించి లబ్ధిదారుల నుంచి వివరాలు సేకరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ నారాయణమూర్తి, ఆర్ఐ హరిప్రసాద్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ

ముదిగొండ/వేంసూరు: మండలంలోని సువర్ణాపురంలో గురువారం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు దాత చెరుకూరి జనార్దన్‌రావు తన సొంత ఖర్చులతో బ్యాగులు, నోట్ పుస్తకాలు, పెన్నులు, ప్యాడ్లు, క్రీడలకు సంబంధించిన పరికరాలను అందజేశారు. అదే విధంగా వేంసూరులోని అడసర్లపాడు పాఠశాల విద్యార్థులకు భరోసా స్వచ్ఛంద సంస్థ ద్వారా జగదీశ్వర్‌రావు నోట్ పుస్తకాలను వితరణ అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకొని వారు వేరొకరికి సాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొట్టే అపర్ణ, ఉపసర్పంచ్ తోట ధర్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవి, ఎస్ఎల్ కాంతారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**పాఠశాలకు వాటర్ ట్యాంకు వితరణ..**

ఎర్రుపాలెం: మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలకు మండలకేంద్రానికి చెందిన జానకి శివ 100 లీటర్ల సింటెక్స్ వాటర్ ట్యాంకును వితరణ చేశారు. దీనిని పాఠశాల సూపరిండెంట్ కూరపాటి సరితకు గురువారం అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.


**అంగన్‌వాడీ కేంద్రానికి బేబీ చైర్స్..**

వైరారూరల్: మండలంలోని గన్నవరం అంగన్‌వాడీ కేంద్రానికి ఏనుగు రాఘవయ్య వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు సన్‌రైజ్ అభ్యుదయ సేవా సమితి ఆధ్వర్యంలో బేబీ చైర్స్, వాటర్ క్యాన్లు, బుక్ ర్యాకులను వితరణగా అందించారు. కార్యక్రమంలో ఏనుగు సుమన్, జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం సైదయ్య, సంస్థ ప్రతినిధులు, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.


## బెల్ట్ షాపులు రద్దు చేయాలి

ముదిగొండ: మండలంలోని అన్ని గ్రామాల్లో నిర్వహిస్తున్న బెల్ట్‌షాపులను రద్దు చేయాలని మండల సర్వసభ్య సమావేశంలో సభ్యులు ధ్వజమెత్తారు. గురువారం ముదిగొండ మండల పరిషత్ కార్యాలయంలో గురువారం సర్వసభ్య సమావేశం ఎంపీపీ సామినేని హరిప్రసాద్ అధ్యక్షతజన జరిగింది. ఈ సందర్భంగా సాదా సీదాగా జరిగిన సమావేశంలో వివిధ శాఖల అధికారులు తమ నివేధికలను చదివి వినిపించారు. పాఠశాలల్లో జరుగుతున్న పనులను వెంటనే రద్దు చేయాలని కమలాపురం ఎంపీటీసీ సభ్యుడు దేవరపల్లి ఆదినారాయణరెడ్డి కోరారు. మద్యం బెల్ట్ షాపులు రద్దు చేయాలని మాదాపురం, వెంకటాపురం సర్పంచ్‌లు యరబోలు వేణుగోపాలరెడ్డి, అనంతరాములు ఆబ్కారీ ఎస్సై శంకర్‌ను ప్రశ్నించారు. దీనిపై కలెక్టర్‌ను సంప్రదిస్తామని అన్నారు. అరకొరగా హాజరైన ప్రజాప్రతినిధులతో తూతూ మంత్రంగా సమావేశాన్ని ముగించారు. సమావేశంలో ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఏఈలు విజయరాజులు, శ్రీనివాసరావు, నారాయణ, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జగ్జీవన్ రామ్ సేవలు మరువలేనివి



మధిర: నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



సత్తుపల్లిలో..

మధిర/సత్తుపల్లి/ఎర్రుపాలెం: స్వాతంత్ర్య సమర యోధుడు, దేశ తొలి మాజీ ఉప ప్రధానమంత్రి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ సేవలు మరువలేనివని మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, మిరియాల రమణ గుప్తా, టీఎస్ఆర్టీసీ టీఎంయూ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు సాగు సుధాకర్, జిల్లా ఎంఈఎఫ్ ఉపాధ్యక్షుడు కిన్నెర ఆనందరావులు, పీసీసీ మెంబర్ శీలం ప్రతాపరెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి తెలిపారు. బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా గురువారం మధిరలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, సత్తుపల్లి పట్టణంలో, ఎర్రుపాలెంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటం, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భట్టి పాదయాత్ర ప్రారంభం నుంచి ఉన్న నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, ఎర్రుపాలెం గ్రామానికి చెందిన దేవరకొండ రాజీవ్‌గాంధీని శాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దారా బాలరాజు, తూమాటి నవీన్ రెడ్డి, కర్నాటి రామారావు, పారుపల్లి విజయ్ కుమార్, టీవీ రెడ్డి, బిట్ర ఉద్దంటయ్య, టీఎస్ఆర్టీసీ ఎస్‌డబ్ల్యూఎఫ్ డిపో అధ్యక్షుడు ప్రభాకర్, బీజేఆర్ ప్రధాన కార్యదర్శి జగన్నాథం, అధ్యక్షుడు పుల్లారావు, బాలస్వామి, శివకోటి, రవికుమార్, సురేష్, నరసింహారావు, శ్రీనివాసరావు, కృష్ణారావు, పిచ్చిరెడ్డి, లక్ష్మణరావు, శ్రీను, రాజేష్, ఇస్మాయిల్, శంకర్, వెంకటనర్సయ్య పాల్గొన్నారు.

### బీజేపీ కృషితోనే రైళ్లకు హాల్టింగ్

మధిర: మధిర రైల్వే స్టేషన్‌లో పద్మావతి, లింక్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు హాల్టింగ్ సౌకర్యం కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి కృషితోనే సాధ్యమైందని ఆ పార్టీ నాయకులు ఏలూరి నాగేశ్వరరావు, చిలువేరు సాంబశివరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రైళ్ల సమస్యను మధిర పట్టణవాసి కొండపల్లి శ్రీధర్ రెడ్డి కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు గుర్తు చేశారు. ఈ క్రమంలోనే మధిరలో ఈ రెండు రైళ్లు ఆగుతున్నాయని తెలిపారు. అయితే బీఆర్ఎస్ నాయకులు ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు, జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్ కృషితోనే అని చెప్పుకుంటూ నీతిమాలిన రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు.

### బీజేపీ సిద్ధాంతం దేశానికి పెనుప్రమాదం



మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

సత్తుపల్లిరూరల్: బీజేపీ సిద్ధాంతాలు, పాలనా విధనాలు, మతతత్వ పోకడలు దేశ సమైఖ్యతకు, అభివృద్ధికి పెనుప్రమాదంగా పరిణవించాయని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. సత్తుపల్లి మండలం గంగారంలో వాసు ఫంక్షన్‌హాల్‌లో సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాజకీయ శిక్షణా తరగతులను ఆయన గురువారం ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు పి.సోమయ్య, జిల్లా కమిటీ సభ్యులు పాండురంగారావు, శ్రీనివాస్, పార్టీ నాయకులు రాజబాబు, సర్వేశ్వరరావు, సనందన్‌రావు, కృష్ణ, బుచ్చయ్య, కుమారస్వామి, జాన్సీ, లక్ష్మణ్‌రావు, జ్యోతి, పాల్గొన్నారు.

### లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి

ముదిగొండ: విద్యార్థులు తమ లక్ష్యాలను నిర్దేశించుకోవాలని అపర మేధావి గుగ్గిళ్ల దివ్యమూర్తి అన్నారు. మండలంలోని పండ్రేగిపల్లి ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థుల మేధోశక్తిపై నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం దివ్యమూర్తిని హెచ్ఎం ఎన్‌వీకే ప్రసాద్, కాకుమాను మల్లిఖార్జున్‌రావు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, రమేష్, అరుణ, ప్రసాదరావు, భారతి, మల్లిఖార్జున్‌రావు తదితరులు పాల్గొన్నారు.

### స్వల్పకాలిక వరి రకాలను ఎంచుకోవాలి

వైరారూరల్: మండలంలోని దాచాపురం గ్రామ రైతులు బోర్లు, బావులు, లిఫ్టుల కింద వరి సాగు చేస్తున్న నేపథ్యంలో రైతులు స్వల్పకాలిక వరి రకాలను ఎంచుకొని పంట సాగు చేసుకోవాలని మండల వ్యవసాయశాఖ అధికారి ఎస్.పవన్‌కుమార్ సూచించారు. దాచాపురం గ్రామంలో వరి సాగుకు సన్నద్ధమవుతున్న పంట పొలాలను గురువారం ఆయన సందర్శించి రైతులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ జయరాజ్, ఉపసర్పంచ్ రామిశేషిరెడ్డి, గరికపాడు సొసైటీ చైర్మన్ కృష్ణారెడ్డి, ఏఈఓ సైదులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి



సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న జెడ్పీ చైర్మన్ కమల్‌రాజ్

చింతకాని: రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలను అభివృద్ధి చేసేందుకు ఎంతో కృషి చేస్తుందని జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్ పేర్కొన్నారు. మండలంలోని లచ్చగూడెం గ్రామంలో ఎస్‌డీఎఫ్ నిధులు రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్లకు గురువారం కమల్‌రాజ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిన ప్రభుత్వం గ్రామ పంచాయతీలకే నేరుగా నిధులను మంజూరు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ హనుమంతురావు, గ్రామసర్పంచ్ జాన్సీ, రైతుబంధు సమితి జిల్లా సభ్యులు రమేష్, మండల కన్వీనర్ రత్నాకర్, ఎంపీఓ రవీంద్ర ప్రసాద్, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి వెంకట్రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# వ్యాధులు సంక్రమించకుండా జాగ్రత్తపడాలి



కల్లూరు: కుక్కలకు రేబిస్ వ్యాధి నిరోధక టీకా వేస్తున్న డాక్టర్ మమత

కల్లూరు/సత్తుపల్లిటౌన్/పెనుబల్లి: జంతువుల నుంచి మనుషులకు వ్యాధులు సంక్రమించకుండా జాగ్రత్తపడాలని వెటర్నరీ వైద్యురాలు సాహిత్య, పశు వైద్యురాలు కె.మమత, ఉమా కుమారి తెలిపారు. ప్రపంచ సంక్రమణ వ్యాధుల దినోత్సవం సందర్భంగా కల్లూరు ప్రభుత్వ ఆస్పత్రిలో, సత్తుపల్లి పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో, పెనుబల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పెనుబల్లిలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందించారు. కల్లూరులోని పశువుల ఆస్పత్రిలో కుక్కలను ఉచితంగా ర్యాబిస్ వ్యాధి నిరోధక టీకాలు వేశారు. ఈ సందర్భంగా వారు.. కుక్కకాటు వల్ల వచ్చే రాబీస్ వ్యాధి, ఇతర జంతువులు వాటి వల్ల వచ్చే వ్యాధులు, నివారణ చర్యలను వివరించారు. ఈ కార్యక్రమాలల్లో వేంసూరు, గంగారం వెటర్నరీ వైద్యురాలు సఫియా, గంగాధర్, కళాశాల ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి, రజియా, సత్యనారాయణ, కల్పన, నాగలక్ష్మి, కృష్ణవేణి, వనజారాణి, పెనుబల్లి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎ.అనిత, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కె.గురవయ్య, సతీష్‌చంద్ర, రత్నాకర్, శేషగిరిరావు, బాస్కర్‌రావు, కాశారావు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం



కూలీలతో కలిసి నాటు వేస్తున్న డాక్టర్ మట్టా దయానంద్

సత్తుపల్లిరూరల్: పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడే పార్టీ కాంగ్రెస్.. అని ఆ పార్టీ జిల్లా నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్ అన్నారు. గురువారం మండలంలోని సిద్దారం, సదాశివునిపేట గ్రామాల మధ్యలోని వరి పొలాల్లో నాటు వేస్తున్న మహిళా కూలీలను కలుసుకొని వారి పని వేతనాన్ని, ప్రస్తుత కుటుంబ ఆర్థిక పరిస్థితి, ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. కొద్దిసేపు మహిళా కూలీలతో కలిసి నాట్లు వేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మేనిఫెస్టో పత్రాలను పంపిణీ చేసి వివరించారు.

**సింగరేణి బాంబ్ బ్లాస్టింగ్ బాధితులకు అండగా ఉంటాం..**

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని వెంగళరావునగర్ కాలనీలోని సింగరేణి బాంబ్‌బ్లాస్టింగ్‌ల వల్ల నష్టపోయిన బాధితుల కుటుంబాలకు న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని డాక్టర్ మట్టా దయానంద్, డాక్టర్ రాగమయి అన్నారు. గురువారం కాలనీలో బాధితులతో సమావేశమయ్యారు. సింగరేణి బాధితుల పక్షాన పోరాటం చేసేందుకు త్వరలోనే కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కరపత్రాలను అందించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నారాయణవరపు శ్రీనివాసరావు, ఎండీ కమల్‌పాషా, ఫక్రుద్దీన్, సిలార్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

### కుట్టు మిషన్లు పంపిణీ

కల్లూరు: సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ యాక్షన్ ఆధ్వర్యంలో నిరుపేద మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. గురువారం సీడీఏ కార్యదర్శి పి.ఎనోష్‌కుమార్ ఆధ్వర్యంలో సత్తుపల్లి రూరల్ సీఐ హనూక్, ఎస్సై పి.రఘు చేతుల మీదుగా గురువారం కుట్టు మిషన్లు అందించారు. కార్యక్రమంలో పూర్ణచందర్‌రావు, సంజీవరావు, ప్రసాద్, రజనీకాంత్, కిరణ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

### ట్రిపుల్‌ఐటీ విద్యార్థులకు సన్మానం

సత్తుపల్లిరూరల్: మండలంలోని కాకర్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఓ.రమ్యశ్రీ, ఎస్.సన్నిహిత్‌లు ట్రిపుల్ ఐటీలో సీటు సాధించినందుకు గురువారం పాఠశాలలో హెచ్ఎం జయరాజు అధ్యక్షతన అభినందన సభ జరిగింది. ఈ విద్యార్థులను గ్రామస్తులు, ఉపాధ్యాయులు, సర్పంచ్ కంచర్ల రమాదేవి, ఉపసర్పంచ్ ఏగోటి పెద్దిరాజులు శాలువాలతో సత్కరించారు. అనంతరం సర్పంచ్ రమాదేవి రూ.3వేలు, ఎంపీటీసీ నాగార్జున పుష్పావతి రూ.500, ఉపసర్పంచ్ పెద్దిరాజు రూ.2వేలు, వార్డు సభ్యుడు వెంకటేశ్వరరావు రూ.1000, దాసరి శ్రీధర్‌రెడ్డి రూ.3వేలు చొప్పున ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో నాగేశ్వరరావు(నాగయ్య), వెంకటేశ్వరరావు, నాగార్జున, వెంకటాచారిలు పాల్గొన్నారు.

### రాజ్యాంగాన్ని మార్చే కుట్ర

కల్లూరు రూరల్: దేశంలో బీజేపీ రాజ్యాంగాన్ని మార్చే కుట్రచేస్తుందని ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు దశరథ్ నాయక్ ఆరోపించారు. గురువారం కల్లూరు మండలం హనుమతండాలో నందు నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దీనిపై ప్రతీ ఒక్కరు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రామారావు నాయక్, పంతులు నాయక్, కృష్ణ నాయక్, వంశీనాయక్, నరేష్‌నాయక్ పాల్గొన్నారు.

### సీజనల్ వ్యాధులపై అవగాహన

కల్లూరురూరల్: జిల్లా కలెక్టర్, డీఎంహెచ్ఓ ఆదేశాల మేరకు కల్లూరులో వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ నవ్యకాంత్ ఆధ్వర్యంలో గురువారం పుల్లయ్య బంజరులో సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని కోరారు.

### సీపీఐ నాయకుడి మృతికి సంతాపం

కొణిజర్ల: మండలంలోని అమ్మపాలెం గ్రామానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకుడు గునగంటి అప్పయ్య గురువారం మృతి చెందాడు. ఆయన మరణ వార్త తెలుసుకున్న సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు హేమంతరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి ప్రసాద్, సీపీఎం జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు, నాయకులు బాబు, రమేష్, వెంకటేశ్వర్లు, కృష్ణ, కృష్ణయ్య, కొణిజర్ల సర్పంచ్ రామారావు, బాలాజీ ఎస్టేట్ అధినేత రవి, ఎంపీపీ మధు తదితరులు మృత దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.

**సొసైటీ డైరెక్టర్ కుటుంబానికి పరామర్శ..**

తల్లాడ: ఇటీవల ముద్దునూరులో మృతి చెందిన కుర్నవల్లి సొసైటీ డైరెక్టర్ దేవరపల్లి నారాయణ కుటుంబాన్ని కుర్నవల్లి సొసైటీ అధ్యక్షుడు అయిలూరి ప్రదీప్‌రెడ్డి గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా నారాయణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సొసైటీ మాజీ చైర్మన్ పద్మ, బీఆర్ఎస్ నాయకులు రామారావు, సీతయ్య, రామిరెడ్డి పాల్గొన్నారు.

**నారాయణరెడ్డి సేవలు మరువలేనివి..**

వేంసూరు: యూనియన్, తోటి ఉపాధ్యాయులు, విద్యార్థుల అభివృద్ధికి వనమారెడ్డి నారాయణరెడ్డి చేసిన కృషి మరువలేనిదని యూటీఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి బండి నరసింహారావు అన్నారు. గురువారం మండలంలోని ఆయన సంస్మరణ సభ నిర్వహించారు. ఎంఈఓ వెంకటేశ్వరరావు, ఈశ్వరాచారీ, ఖాసీం, పుల్లారావు, వెంకటేశ్వరరావు, నాగిరెడ్డి, రమేష్, నిర్మల కుమారి, దీన్‌దయాల్ పాల్గొన్నారు.

### ఆర్థిక సాయం

సత్తుపల్లిరూరల్: గత నెలలో సత్తుపల్లి వేంసూరు రోడ్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మిత్రుడి కుటుంబానికి తోటి మిత్రులు గురువారం ఆర్థిక సాయం అందించారు. బుగ్గపాడు గ్రామానికి చెందిన ఇన్సూరెన్స్ ఏజెంట్ పానుగంటి చెన్నారావు గత నెలలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందటంతో అతని మిత్రులంతా కలిసి మిత్రుడు కూతురు పూజితకు రూ.71 వేలు 10 సంవత్సరాలకు డిపాజిట్ చేసిన బాండ్ అందించారు. కార్యక్రమంలో సతీష్, ప్రసాద్, అల్లాడి గురునాధం, పర్సా నాగేశ్వరరావు, తేజావత్ శ్రీనివాస్, పాడ్య నాగేశ్వరరావు, కొనకళ్ల గాంధీ, చెన్నారావు, రమేష్, బొంతు శ్రీనివాస్, నాగప్రసాద్ పాల్గొన్నారు.

## జీపీ కార్మికుల నిరవధిక సమ్మె



ముదిగొండ: నిరసన దీక్షలో జీపీ కార్మికులు

గ్రామపంచాయతీ(జీపీ) కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు సీఐటీయూ నాయకులు సంఘీభావం తెలిపి మాట్లాడారు. కార్మికులకు కనీస వేతనం రూ.19వేలు చెల్లించాలని, తాత్కాలిక సిబ్బందిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. – సాక్షి నెట్‌వర్క్



తల్లాడ: పంచాయతీ వర్కర్ల నిరసన ప్రదర్శన



ఏన్కూరులో..